రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జెసి

- ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- వి కోట

రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పలమనేరు ఆర్‌డిఓ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలిసి కుప్పం, పలమనేరు నియోజకవర్గాల ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ బదిలీలు-2024 తర్వాత తహశీల్దార్లందరూ తమ మండలాల్లోని క్షేత్రస్థాయిలో పర్యటించి రెవెన్యూ అంశాలపై పూర్తి అవగాహన చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి వెంటనే స్పందించి అందుకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేసుకుని వివరాలను కోర్టులో ఫైల్ చేయాలన్నారు. తహశీల్దార్లు వ్యక్తిగతంగా కోర్టు కేసులలో హాజరు కావాలని, లేనిపక్షంలో డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్లు హాజరై పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్ఓఆర్ అప్పీల్స్‌ను ప్రతి వారం కనీసం 5 నుండి 10 కేసులను పరిష్కరించాలని, యాక్టివ్ కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని, రీసర్వే, గ్రామసభలు 90శాతం ఎక్స్టెంట్, జాయింట్ ఎల్‌పిఎంల ఫిర్యాదులు వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ ఫిర్యాదులను పరిష్కరించడానికి 3నెలల షెడ్యూల్‌ను రూపొందించి స్థిరమైన పరిష్కారాల కోసం బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డిఆర్ఓ కె.మోహన్ కుమార్, పలమనేరు, కుప్పం ఆర్‌డిఓలు భవాని, శ్రీనివాస్ రాజు, డిఎస్ఓ శంకర్, తహసిల్దార్లులు, డీటీలు పాల్గొన్నారు.



విద్యుత్ లైన్ల మార్పు.. రైతుకేదీ.. ఓదార్పు..

- అందని నష్టపరిహారం
- విద్యుత్ లైన్లు ఏర్పాటు
- పనులు అడ్డుకుంటున్న రైతులు
- నిర్లక్ష్యంగా దిలీప్ కన్‌స్ట్రక్షన్స్
- ప్రశ్నిస్తే దౌర్జన్యం
- నష్టపోతున్న రైతన్నలు

హై వోల్టేజీ విద్యుత్‌లైన్ పనులు అడ్డుకొని నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు- బెంగుళూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా యాదమరి మండలం కోడిగుట్ట, బండివాళ్ళఊరు, జంగాలపల్లి, పుల్లయ్యగారిపల్లి గ్రామాల్లోని రైతుల పోల్లాలో 400 కేవీ హైవోల్టేజ్ విద్యుత్తు లైన్లు మార్పు చేస్తున్నారు. ఈ పనులను దిలీప్ కన్‌స్ట్రక్షన్స్ వారు కాంట్రాక్టు తీసుకున్నారు. అయితే విద్యుత్ లైన్ల ఏర్పాటుకు గాను రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించకుండానే పనులు చేయడంతో సంబంధిత గ్రామాల్లోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు లైన్ల ఏర్పాటు వలన తమ పొల్లాల్లోని మామిడి, కొబ్బరితో పాటు ఇతర చెట్లను నష్టపోవాల్సి వస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు నిరసన తెలిపారు. అయితే ఇవి ఏమీ పట్టించుకోకుండా దిలీప్ కన్‌స్ట్రక్షన్స్ పనులు ప్రారంభించి చేస్తున్నారు.. ఇదేమని ప్రశ్నిస్తున్న రైతులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న రైతులు ఆరోపిస్తున్నారు. తమ పొలాల్లోని చెట్లకు నష్టపరిహారం చెల్లించాకే పనులు చేయాలని రైతులు ఆందోళనలకు దిగారు.

యాదమరి మండలంలోని నాలుగు గ్రామాల్లో దాదాపు 100 కుటుంబాలకు చెందిన వారు విద్యుత్తు పనుల్లో భాగాంగా 80 ఎకరాల్లోని మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, ఇతర పంటలు నష్టపోవల్సి వస్తుంది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో హైవోల్టేజ్ విద్యుత్ లైన్ల ఏర్పాటు, మార్పులో భాగంగా నష్టపరిహారంగా ఒక్కో మామిడి చెట్టుకు రూ.40 నుంచి 50 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.20 నుంచి 30 వేలు చెల్లిస్తుండగా ఇక్కడ మాత్రం రూ.9 నుంచి 7వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అదైనా చెల్లించారా అంటే అదీ లేదు.. చాలా మంది రైతులకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండానే వారి పొలాల్లో 400 కెవి లైన్ వెళ్తుతున్న ప్రాంతంలోని మామిడి చెట్లపై మార్కింగ్ చేస్తున్నారు.. ఇదేమని ప్రశ్నిస్తే సమాధానమూ లేదు..

పరిహారం ప్రస్తావనే లేదు..

గతంలో ఉన్న 400 కెవి హై వోల్టేజ్ లైను మార్పు పనులను దిలీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టింది. అయితే బాధిత రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా వారికి ఎంత నష్టం వస్తుందని అంచనా వేయకుండా, వారిని సంప్రదించకుండా కనీసం నష్టపరిహారం ప్రస్తావన కూడా లేకుండా విద్యుత్ లైన్లు మార్చేస్తున్నారు. బండివాళ్ల పల్లికి చెందిన రైతు ధనంజయకు లైను మార్పు పనుల వలన 62 మామిడి చెట్లు, 14 కొబ్బరి చెట్లును నష్టపోతున్నాడు. అయితే కన్‌స్ట్రక్షన్స్ వారు ఆయనకు కేవలం లక్ష రూపాయలు ఇచ్చి సంతకాలు చేయించుకున్నారు. పెద్దగా చదువులేని రైతు వారి ఇచ్చింది తీసుకుని మోసపోయాడు.

రైతులను మోసగిస్తున్నారు..

- ఎం.బాబు, రైతు, కొడిగుట్ట గ్రామం

నాకు 2.3 ఎకరాల పొలం ఉంది. మా పొలంలో హైవోల్టైజ్ లైన్ వెళ్ళుతోంది. మామిడి, కొబ్బరి చెట్లు పోతాయి. హైవోల్టైజ్ లైన్ కింద ఇతర పంటలు వేసే పరిస్థితి లేదు. చట్టప్రకారం పరిహారం ఇస్తే తప్పా విద్యుత్ లైన్ పనులు సాగనివ్వం. మామిడి, కొబ్బరి చెట్లతో పాటు విద్యుత్ లైన్ ఏర్పాటు వల్ల విద్యుత్ లైన్ కింద ఉన్న భూమిని కూడా లెక్కించి పరిహారం చెల్లించాలి.

ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారు..

- భూషన్ నాయుడు, రైతు, బండివాళ్ల ఊరు

చట్టపరం మాకు అందాల్సిన నష్టపరిహారం చెల్లించాలని దిలీప్ కన్‌స్ట్రక్షన్స్ వారిని అడిగితే రైతులపై దిలీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన సిద్దార్థ, వర్షిత్ రెడ్డిలు దౌర్జన్యానికి దిగుతున్నారు. మాకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించేంత వరకు పనులు చేయకుండా అడ్డుకుంటాం. రైతులకు జరుగుతున్న న్యాయంపై అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

తక్కువ పరిహారం ఇచ్చి మోసం చేశారు..

- ధనుంజయ, రైతు, బండివాళ్ల ఊరు

నాకు పెద్దగా చదువు లేదు. ఇదే అదునుగా నాకు తక్కువ నష్టపరిహారం ఇచ్చి మోసం చేశారు. చదువు లేకపోవడంతో జరిగిన అన్యాయం తెలుసుకోలేకపోయాను. నాకు 4 ఏకరాల స్థలం ఉంది. 400 కేవి విద్యుత్ లైన్ ఏర్పాటులో 14సెంట్ల భూమిలో పంట నష్టపోవాల్సి వస్తుంది. 62 మామిడి, 14 కొబ్బరి చెట్లు నష్టపోతున్నాను. కానీ నాకు రూ.1,50,000లు మాత్రమే ఇచ్చి సంతకం పెట్టించుకున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయండి..

యూనివర్సిటీ ఏర్పాటుకు అడుగులు

ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ప్రయత్నాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు ప్రజలు, యువత చిరకాల కోరిక అయిన చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రయత్నాలు ఫలితాలు ఇస్తున్నాయి. ఎమ్మెల్యే ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి జిల్లా కేంద్రమైన చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత, ఎన్నికల్లో ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ వినతిపత్రం సమర్పించారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, నగరానికి నీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన అడివిపల్లి రిజర్వాయర్ పైప్‌లైన్ ఏర్పాటు పనులను అమృత్ పథకం ద్వారా వేగవంతం చేయించాలని, చిత్తూరులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలనే విషయాలను సిఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఈ వినతులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎం ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు లేఖ రాశారు. యూనివర్సిటీ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి, అడవిపల్లి రిజర్వాయర్ పైప్ లైన్ పనులు వేగవంతం కోసం పురపాలక, పట్టణ అభివృద్ధిశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి, చిత్తూరు- తచ్చూరు, చెన్నై - బెంగళూరు ఎక్స్ప్రెస్ హైవేలకు అనుసంధానంగా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు.

డీఎస్సీ పరీక్షల

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరు టౌన్: రాబోయే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సంబంధించి అర్హులైన నిరుద్యోగ బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేసేందుకు చిత్తూరులోని ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తర్వాత సంక్షేమ, సాధికార అధికారి రబ్బానీ బాష మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం లక్ష రూపాయల లోపు ఉండాలి, టిటిసి, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులు. డీఎస్సి శిక్షణలో సీట్ల కేటాయింపు ప్రకారం బీసీలకు 66శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం సీట్లు కేటాయించబడతాయి. అదనంగా ఈ డబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10శాతం సీట్లు కేటాయించారు. ఈ శిక్షణ రెండు నెలల పాటు ఉంటుంది. సదర శిక్షణాకాలంలో 75శాతం హాజరు ఉన్న ప్రతి అభ్యర్థికి నెలకు రూ.1500లు, స్టాఫ్ అండ్ మెటీరియల్ కోసం రూ.1000లు అందజేస్తారు. బీఈడీ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు తమ బయోడేటా పాటు ప్రొవిజినల్ సర్టిఫికేట్, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్క్ లిస్టు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి, డీఎస్సీ అభ్యర్థులు తమ దరఖాస్తును ఈ నెల15వ తేదీలోపు కలెక్టరేట్‌లోని అంబేద్కర్ భవన్‌లోగల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారత అధికారి వారి కార్యాలయంలో అందజేశారు. ఇతర వివరాలకు 91774 29494, 85200 04646 సంప్రదించాలి.

కళా(విహీనం)శాల

ప్రజాశక్తి- చిత్తూరు టౌన్ : చిత్తూరు నగరంలో వందేళ్ల ఘనచరిత్ర కలిగిన పిసిఆర్ ప్రభుత్వ కళాశాల కళ కోల్పోయి కళావిహీనంగా తయారైంది. ఏళ్ల తరబడి కాలేజీకి రంగులు వేయకపోవడంతో భవనాలన్నీ పాచిపట్టి పాడైపోయాయి. కళాశాల ప్రాంగణం, ప్రిన్సిపల్ కార్యాలయం ముందు అపరిశ్రుభత, గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. ఇక మరుగుదొడ్ల పరిస్థితి చెప్పనక్కర లేదు.. దీంతో మగపిల్లలు ఆరుబయటకు వెళుత్తుండా ఆడపిల్లలు పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. ఇక తాగునీటి గురించి చెప్పనక్కరలేదు.. అవి తాగితే రోగాలు రాక తప్పదు.. తాగునీటి ట్యాంకులను సైతం సరిగా శుభ్రం చేయడంలేదు. ఇదిలా ఉండగా భారీ సినిమా తారలు, క్రికెటర్ల కటౌట్లు, బ్యానర్లు కళాశాల ఎదుట కట్టేయడంతో కాలేజీనే కనిపంచకుండా పోయింది. గతంలో కళాశాల గోడపై ఉన్న మహనీయుల చిత్రాలను చూస్తూ స్ఫూర్తిని పొందిన విద్యార్థులు ప్రస్తుతం సినిమా హీరో, హీరోయిన్, క్రికెటర్లు, రాజకీయ నాయకుల బ్యానర్లను చూస్తున్నారు. ఈ ప్రభావం విద్యార్థులపై తప్పక ఉంటుంది. ఇకనైనా వాటిని తొలగించి కళాశాలకు గుర్తింపు, అలాగే విద్యార్థులకు శుద్ధి తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులోకి తేవాలి. మరుగున పడిన ఘన చరిత్ర కలిగిన కళాశాలకు పూర్వవైభవం వచ్చేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

పాచిపట్టి అధ్వానంగా ఉన్న కళాశాల గోడలు

కాలేజీ ఎదుట క్రికెటర్ల బ్యానర్

కాలేజీ ఆవరణలో ఏపుగా పెరిగిన గడ్డి పిచ్చిమొక్కలు

పురపాలక పట్టం ఎవరికో..?

- నువ్వా... నేనా అంటూ పోటీ
- తెలుగు తమ్ముళ్లలో ఉత్కంఠ
- అధినేత ఆదరణ ఎవరి వైపు

ప్రజాశక్తి- కుప్పం టౌన్

కుప్పం పట్టణ పరిధిలో మారుతున్న రాజకీయ పరిణామాలలో భాగంగా పురపాలక పట్నం ఎవరికి దక్కుతుందా... అని కుప్పం ప్రజలు, తెలుగుతమ్ముళ్లు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. 2019 ఎన్నికలలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం 2021లో తొలిసారిగా కుప్పం పట్టణంలో పురపాలక సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అప్పటి అధికార పార్టీ అయిన వైసిపి అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొంది పురపాలక సంఘం అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు.

2024 ఎన్నికలలో రాజకీయ పరిస్థితులు తారుమారు అయ్యాయి. ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పలువురు వైసిపి నాయకులు ఎన్డీఏ కూటమిలో చేరారు. ఈ క్రమంలో కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ తన పదవులతో పాటు వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. ఆయన రాజీనామాతో కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పదవి ఖాళీ అయ్యింది. దీంతో టిడిపి నాయకులు కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్న జిమ్ దాము మొదటి వరుసలో ఉన్నట్లు విస్తృత ప్రచారం జరిగింది. రెండుసార్లు గ్రామ పంచాయితీ వార్డు సభ్యులుగా గెలుపొంది, ప్రస్తుతం కౌన్సిలర్‌గా కొనసాగుతున్న దాము పార్టీలో ఎలాంటి పదవులు చేపట్టకపోవడంతో అధ్యక్ష పదవికి ఈయన అర్హుడు అంటూ మొన్నటిదాకా ప్రచారం జరిగింది. అయితే డాక్టర్ సుధీర్ తన అధ్యక్ష పదవితో పాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడంతో 16వ వార్డుకు తిరిగి ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికలలో గెలుపొంది అధ్యక్ష పదవిని కైవసం చేసుకోవాలని తెలుగు తమ్ముళ్లు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మరికొందరు టిడిపి నాయకుల పేర్లు సైతం అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారని వినబడుతున్నాయి.

ఇది ఇలా ఉండగా గత పురపాలక సంఘం ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పురపాలక సంఘం అధ్యక్ష పదవికి పోటీపడి ఓటమి పాలైన త్రిలోక్ నాయుడు సతీమణి భాగ్యలక్ష్మి త్రిలోక్ పేరు సైతం తెరమీదకు వచ్చింది. రెస్కో మాజీ అధ్యక్షులు అయిన స్వర్గీయ శంకరప్ప కుమారుడు త్రిలోక్ స్వతహాగా న్యాయవాద విద్యను పూర్తిచేసి, తండ్రి అడుగుజాడలలో రాజకీయాలలోకి అడుగుపెట్టారు. 2013వ సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో అనిమిగానిపల్లి గ్రామ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. బాబు పరిపాలన ఆకర్షితులైన టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆనాటి నుండి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారనే చెప్పాలి. 2014 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపులో తన వంతు పాత్ర పోషించారు. అతని కృషిని గుర్తించిన బాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా, కుప్పం 11వ క్లస్టర్ ఇన్చార్జిగా పదవీ బాధ్యతలు అప్పగించారు.

పురపాలక సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేసి చేజారినా, పార్టీ అధిష్టానం ఆదేశాలను అనుసరించి పార్టీ బలోపేతానికి త్రిలోక్ పనిచేశారు. పార్టీ కోసం కష్టపడి, రోడ్డు ప్రమాదానికి గురై, మంచానికే పరిమితమైన త్రిలోక్ కుటుంబ సభ్యులకు పార్టీ అధినేత ఇచ్చిన హామీ ప్రకారం త్రిలోక్ భార్య భాగ్యలక్ష్మికి పురపాలక సంఘం అధ్యక్ష పదవిని ఇవ్వడమే భావ్యమని, భాగ్యలక్ష్మి సైతం న్యాయవాద విద్యను పూర్తి చేయడంతో ఆమె ఈ పదవికి అర్హురాలేనని వారి అభిమానులతో పాటు పలువురు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎవరు ఎన్ని అంచనాలు ఎలా ఉన్నా కుప్పం నియోజకవర్గ పరిధిలో టిడిపి అధినేత ఆదరణ పొందిన వారికే పదవులున్న సంగతి జగమెరిగిన సత్యం. ఇలాంటి పరిస్థితులలో ఖాళీగా ఉన్న కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష కుర్చీని ఎవరు కైవసం చేసుకుంటారో వేచి చూడాల్సిందేనని కుప్పం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

చంద్రబాబుతో కుప్పం పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము


చంద్రబాబుతో కుప్పం పురపాలక సంఘం టిడిపి అధ్యక్ష అభ్యర్థి త్రిలోక్

వానా కాలం.. విషసర్పాల సమయం..

- రైతులు జాగ్రత్తలు పాటించాలి
- నాటు వైద్యంతో ప్రాణానికే ముప్పు
- ఆధునిక వైద్యమే శ్రేయస్కరం


- డాక్టర్ సోమశేఖర్, విజయపురం

ప్రజాశక్తి- విజయపురం:

ప్రస్తుతం పంట సాగులో రైతులు రాత్రి పగలు తేడా లేకుండా పొలాల్లోనే గడుపుతున్నారు. ఈ సీజన్ లోనే ఎక్కువ మంది పాముకాట్లకు గురవుతుంటారు. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. సాధారణంగా వర్షాకాలం వచ్చిందంటే పాముల సంచారం అధికంగా ఉంటుంది. అప్పటి వరకు బొరియల్లో ఉన్న పాములు వర్షం నీరు చేరటంతో బయటకు ఆహారం కోసం పంట పొలాల్లో సంచరిస్తుంటాయి. అలాంటి సమయంలో పొలం గట్లపై తిరిగే రైతులకు ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే రైతుల ప్రాణాలకే ప్రమాదమని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

పొలం పనులకు వెళ్లే రైతులు గట్లపై నడిచే సమయంలో మోకాళ్ల వరకు ఉన్న పాద రక్షలు ధరించాలి. వీలైనంత వరకు కాళ్లకు చెప్పులను కప్పేలా ప్యాంట్లు ధరించడం మంచిది. గజ్జలు కట్టిన కర్రతో చప్పుడు చేస్తూ నడవటం వల్ల ఆ అలికిడికి పాములు దూరంగా వెళ్లిపోతాయి. రాత్రిళ్లు సాగునీటి కోసం మోటార్లు వేసేందుకు పొలానికి వెళ్లే రైతులు తమతో పాటు టార్చిలైటు తీసుకుని వెళ్లాలి. మోటారు స్టార్టర్ వద్ద పాములు ఉండే అవకాశం ఎక్కువ. ధాన్యం గాదెలు, గడ్డి కుప్పలు, కర్రలు, పిడకలు నిల్వ చేసే ప్రాంతాలతో పాటు తేమగా ఉన్న చోట్లకు కప్పలు, ఎలుకలు చేరుతాయి. వాటిని తినేందుకు పాములు అక్కడికే వస్తుంటాయి. ఇళ్ల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఎలాంటి పిచ్చిమొక్కలు, చెత్తా లేకుండా చూసుకోవాలి. కిటికీలకు, తలుపులకు మెస్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పుడూ తలుపులు, కిటికీలు వేసి ఉంచడం మంచిది.

పాము కాటు వేస్తే ఎలాంటి ఆనావాళ్లు కనిపిస్తాయి..

విష సర్పాలు కాటు వేసిన శరీర భాగంలో కోరల గాయం స్పష్టంగా కనిపించి నొప్పి తీవ్రంగా ఉంటుంది. నొప్పి క్రమంగా పైకి వ్యాపిస్తూ తిమ్మిరిగా అనిపిస్తుంది. పాక్షిక పక్షవాతం కారణంగా నాలుక మందమైనట్లు, గొంతు కండరాలు బిగుసుకున్నట్లుగా ఉంటుంది. గొంతులో ఏదీ దిగని పరిస్థితి ఏర్పడుతుంది. నోటి ద్వారా చొంగ కారడంతో పాటు కళ్ళు మగతగా మారి శరీరం మత్తుగా ఉండి స్పృహ కోల్పోవచ్చు. రెండు గాట్లు పడితే విషపూరితమైన పాము కాటేసినట్లుగా గుర్తించాలి. తాచు కంటే కట్ల పాము ప్రమాదకరం. రక్తపింజర కాటేస్తే విషం రక్తంలో చేరిపోతుంది. నోరు, ముక్కు ద్వారా రక్తం బయటకు వస్తుంది. వెంటనే ఆస్పత్రిలో చేర్పించాలి.

విషం కన్నా భయమే ప్రమాదం..

పాము కాటేసిన తర్వాత విషం కంటే భయమే ప్రాణానికి ప్రమాదంగా మారుతుంది.

పాము కాటుకు గురైన వ్యక్తి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉన్నందున తనకేమీ కాదన్న ధైర్యంతో ఉంటే ఎంతో మేలు జరుగుతుంది. పాము కాటుకు గురైన వ్యక్తికి ఎంత త్వరగా ఆధునిక వైద్యం అందిస్తే అంత మంచిది. పసరు మందులు, నాటు వైద్యం, మంత్రం తంత్రాలు అంటూ ఆలస్యం చేయడం వల్ల ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుంది. పాము కాటుకు గురైన వ్యక్తిని నడిపించకూడదు. 108 అంబులెన్స్‌ల్లో తీసుకువెళ్లడం మంచిది. పాము కాటు వేసిన శరీర భాగంలో పైన రక్తప్రసరణ జరగకుండా కట్టు కట్టాలి. అవసరం అనుకుంటే మూడు, నాలుగు రోజులు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచడం ఎంతైనా మంచిది.

వెంటనే వైద్యం అందించాలి

పాటు కాటు వేసిన వెంటనే ఆలస్యం చేయకుండా ముందు సమీపంలోని ఆస్పత్రిలో చేర్చాలి. అక్కడ విషానికి విరుగుడు మందు ఇస్తారు. పాము కాటుకు గురైన వ్యక్తిని తరలించడంలో ఆలస్యం చేయకూడదు. ఆస్యలం చేసేకొద్దీ విషం రక్తంలో కలిసి శరీరంలో కొన్ని భాగాలు పని చేయకుండా చేస్తుంది. అలాంటప్పుడు వ్యక్తి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుంది. గ్రామాల్లో నాటు వైద్యం చేయడం, పసర మందులు, మంత్రాలు చేయకూడదు.

- డాక్టర్ సోమశేఖర్, విజయపురం

పొలాల్లో సంచరిస్తున్న విషసర్పాలు

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

సిపిఎం నేతలు డిమాండ్

ప్రజాశక్తి-వి కోట: మండల కేంద్రమైన వి కోట మేజర్ పంచాయతీ పరిధిలోని భారత్ నగర్, ఈశ్వర్ నగర్‌లలో నెలకొన్న ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. పత్రపల్లి నుంచి వి కోటలోని భారత్ నగర్ మీదుగా ప్రవహించే పెద్దకాలువను శుభ్రం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు కామ్రేడ్ భువనేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో మేజర్ పంచాయితీ, మున్సిపాలిటీ స్థాయి కలిగిన వి కోట నడిబొడ్డున వున్న పెద్దకాలువ చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లు తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. మంగళవారం సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజాపోరులో భాగంగా వి కోట కేంద్రంలోని, ఈశ్వర్ నగర్, భారత్ నగర్‌లలో క్షేత్రస్థాయిలో సీపీఎం బృందం పర్యటించి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈశ్వర్ నగర్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. అదేవిధంగా మురికి కాలువలు శుభ్రం చేయించాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానిక ప్రజలు కోరారు. ఇళ్ల మధ్యలోని పిచ్చి మొక్కలను పెరిగిపోయి అందులో నుంచి పాములు, ఇళ్లలోకి వస్తున్నాయని భయంతో ఇళ్ల నుంచి బయటకి రాలేకపోతున్నామని సిపిఎం బృందానికి తెలిపారు. భారత్ నగర్ పెద్దకాలువ పూడిక తీసి దెబ్బతిన్న కాలువ చుట్టూ ప్రహరిగొడ నిర్మించి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని కోరారు. ఈ సమస్యలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత సచివాలయ కార్యదర్శులకు వినపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు మునిరత్నం, జ్యోతి, శ్యామల, నారాయణమ్మ, షఫియాబి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శ వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నేతలు

చెత్త పేరుకుపోయిన భారత్ నగర్ పెద్ద కాలువ

ఈశ్వర్ నగర్‌లో ఇళ్ల మధ్య మురుగు నీటి కాలువ

ఈశ్వర్ నగర్‌లో ఇళ్ల మధ్యలో చెత్తాచెదారం

నూతన ఆవిష్కరణలు సమాజానికి అవసరం

న్యూయార్క్ స్కూల్ ఛైర్మన్ శ్రీధర్

ప్రజాశక్తి-ఐరాల: నేటి పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరమని చిత్తూరు న్యూయార్క్ స్కూల్ ఛైర్మన్ శ్రీధర్ అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు "ఇగ్నైట్" అనే కార్యక్రమం పాఠశాలలో ఈ నెల 9, 10 తేదీలలో ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం పొలకల పంచాయతీ అగ్రహారపల్లికి చెందిన 7వ తరగతి విద్యార్థి గల్లా వేదాంత్ సాయి చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ తమ విద్యార్థులలో ప్రతిభను గుర్తించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో అనేకమంది విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇచ్చి ఆదిశగా తమ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మార్పును ప్రేరేపించడం, నాయకత్వాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి డైనమిక్ ఇగ్నైట్ క్లబ్‌ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటే వారి పట్ల వారికి విశ్వాసం పెరిగి మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిత్ర, లీలాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీవో పద్మసునంద మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్ఆర్ పురం మండలం సీకే పురం అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ (బీసీ–బీ), అలాగే కార్వేటినగరం మండలం ఆర్కేవీబీపేట అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్(బీసీ–బీ) కాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులను సీడీపీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

సోమల: పుంగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సోమల మండలం సోమల పంచాయతీ ముంద్రివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి సహాయకురాలి పోస్ట్ భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు. పదవ తరగతి పాసై ఆ గ్రామ వివాహితులకు అర్హత ఉంటుందని బీసీ డీ కేటగిరిలో సహాయకురాలి పోస్టును భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పుంగనూరు ఐసిడిఎస్ కార్యాలయానికి పూర్తి చేసిన దరఖాస్తులు అందజేయవచ్చునని తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే ఫొటోలకు పాలాభిషేకం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గానూ సీఎం, స్థానిక ఎమ్మెల్యే ఫొటోలకు టీడీపీ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. కళాశాల భవన నిర్మాణానికి రూ.17.83కోట్లు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు లోకనాథ్ రెడ్డి, మోహన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి పీహెచ్‌సీ పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 430మంది విద్యార్థులకు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి బాలాజీ తెలిపారు. కంటి వైద్య నిపుణులు నరసింహులు పరీక్షలు నిర్వహించగా 66మందికి కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటా జియో ట్యాగ్ సర్వే

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు పంచాయతీ పరిధిలోని కమ్మపల్లి గ్రామంలో ఇంటింటా జియో ట్యాగ్ సర్వే చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తెలిపారు. హౌస్ టు హౌస్ జియో ట్యాగ్ సర్వే కోసం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు యాప్‌లో చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా అందే సౌలభ్యం కోసం సర్వే చేస్తున్నట్టు వివరించారు.

రీ సర్వేలో తప్పులు సరిచేయడానికే గ్రామ సభ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రీ సర్వేలో జరిగిన తప్పులను బాగు చేయడానికే గ్రామ సభ నిర్వహిస్తున్నామని ఆర్ఎస్ డీటీ అబ్దుల్ అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లెపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గంగయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీధర్ యాదవ్, పుష్పరాజ్, సునీత, దేవరాజులు నాయుడు, సచివాలయ సర్వేయర్ మధు, వీఆర్వో లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

'గోకులం' నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీలో రూ.2లక్షల నిధులతో గోకులం షెడ్ నిర్మాణానికి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయుడు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీఓ దినకర్ బాబు మాట్లాడుతూ ఆవుల షెడ్ల నిర్మాణానికి పలువురు ముందుకు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇరికిపెంట పంచాయతీలో దేవయాని మహిళా రైతు ఆరు ఆవులకు సరిపడేంత షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందన్నారు. నాణ్యతలో రాజీ లేకుండా నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శివయ్య నాయుడు, సతీష్, జేఈ, టెక్నికల్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా రవీంద్రబాబు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండల డిప్యూటీ తహశీల్దార్‌గా రవీంద్రబాబు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

ఎన్‌సీడీసీడీ సర్వే పరిశీలన

ప్రజాశక్తి-యాదమరి: రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఎన్‌సీడీసీడీ క్యాన్సర్ సర్వేలకు సంబంధించి యాప్ తీరుతెన్నులు డేటా అప్డేషన్‌ను మంగళవారం ఆర్‌బిఎస్‌కె జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ శిరీష, ఎపడమాలజిస్ట్ డాక్టర్ శ్రీవాణిలు పరిశీలించారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోనపల్లి గ్రామంలో పర్యటించారు. అక్కడ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ విధానంతోనే లాభాలు

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని అబకలదొడ్డి, జంగాలపల్లి, కెనమాకులపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అప్పోజి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా పలు రకాల పంటలను సాగు చేయడం వల్ల ఏటీయం, ఏ గ్రేడ్ మోడల్, రైతులకు నిత్య జీవితంలో ఆదాయ మార్గం అవలభించు కోవాలని సూచించారు. అనంతరం గ్రామాలలోని మునగ, మామిడి, రాగి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జ్ జయ ప్రకాష్, ఏపీ సీఎస్ఎఫ్ ఎంటి చంద్రు, సిఆర్పి రాజేశ్వరి, చంగల్ రాయులు, రెడ్డెమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చా..

ఎన్‌విఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: పేద ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలకు వస్తున్నానని చిన్నప్పటి కల ఇప్పుడు నెరవేర్చుకోవడానికి అవకాశం వచ్చిందని అందులో భాగంగానే జనసేన పార్టీలోకి చేరడం జరిగిందని ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్‌విఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరి పార్టీ కండువాను కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడం కొరకే రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విధివిధానాలు నచ్చి రాజకీయాల్లోకి వస్తూ జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ తమ నాయకుడుకు మంచి పేరు తీసుకొస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. గ్రామ గ్రామాన పార్టీని పటిష్టం చేస్తూ రాబోయే 2029 ఎన్నికల నాటికి సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సైతం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని ఎక్కడ ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పనిచేయాలని సూచించారు. గత 15 ఏళ్లుగా ఎన్వీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ట్రస్టు ద్వారా అనేకమందికి సేవా కార్యక్రమాలు అందించామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ, నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్, మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి, శివ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు నరేష్ రాయల్ నరేందర్ రెడ్డి, జనార్దన్ రాయల్, చిన్న, హరి నాయక్, బాలాజీ నాయక్, శీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ధ్రువీకరణ పత్రాల జారీలో అలసత్వం వద్దు'

ప్రజాశక్తి-పెద్ద పంజాణి: విద్యార్థులకు అవసరమైన ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల జారీలో ఆధార్ కరెక్షన్స్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అలసత్వం వహించవద్దని ఎంపీడీవో బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో హెడ్మాస్టర్లకు, సచివాలయ ఉద్యోగస్తులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన అంతర్జాల సమావేశంలో ఎంపీడీవో బాలాజీ సూచించారు. ఆధార్ కేంద్రాల్లో విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, విద్యార్థుల ధ్రువీకరణ పత్రలకు సంబంధించి ఎలాంటి అసౌకర్యం కలగజేయకుండా చర్యలు తీసుకోవాలని ఈ మేరకు కలెక్టర్ ఆదేశించారని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా ఎంఎస్ బాబు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పూతలపట్టు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియమించినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు గ్రామస్థాయి నుంచి నాయకులను తయారుచేసి అధికారం చేపట్టే విధంగా చూస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి కోఆర్డినేటర్ పదవి ఇవ్వడం పట్ల పిసిసి, డిసిసి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

50లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-కార్వేటినగరం: అక్రమంగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న 50లీర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ సీఐ జవహర్ బాబు తెలిపారు. మంగళవారం కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయ ఆవరణంలో ముద్దాయిని అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పృధ్వి మాట్లాడుతూ మండల పరిధిలోని రాజులకండ్రిగ దళితవాడలో దాడులు నిర్వహించి అర్జునయ్య కుమారుడు పొన్నుస్వామి ఇంటిలో అమ్మకానికి సిద్ధం చేసిన 50లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సారా తయారీలు, అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 9182541299, 8688122134 నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం ఎక్సైజ్ పరిధిలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉండడాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ నాగరాజా తెలిపారు. వాటి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. కుప్పం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, పలమనేరు బిఎంపిపి, వారి సిబ్బందితో కలిసి దాడులు చేయగా రామకుప్పం మండలంలోని బాగళనతం గ్రామానికి చెందిన జ్యోతి, శాంతిపురం మండలంలోని గట్టురు గ్రామానికి చెందిన అప్సరా బానులు అక్రమంగా నిల్వ ఉంచిన 36 మద్యం బాటిలను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశామన్నారు.

నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: నాటు సారా స్థావరాలపై పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. మండలంలోని గోపిశెట్టిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం చెరుకుతోటలు, అటవీ ప్రాంతాల్లో ఎస్ఐ రాజ్‌కుమార్ నేతృత్వంలో దాడులు నిర్వహించారు. సారా స్థావరాలను గుర్తించి ఊటను ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వన్‌టౌన్ స్టేషన్ సీఐ జయరామయ్యకు మంగళవారం అందిన సమాచారం మేరకు సిఐ, సిబ్బందితో కలిసి చిత్తూరు పట్టణం, షుగర్ ఫ్యాక్టరీ రోడ్డ్, కట్టమంచి జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరి అరెస్టు చేశారు. వారిని విచారించగా జీడి నెల్లూరుకు చెందిన శెల్వం, చిత్తూరు తేనబండకు చెందిన మురుగాలగా గుర్తించారు. అలాగే వారి వద్ద నుండి 2.750 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపారు. గంజాయి విలువ సుమారు రూ.68,500లు ఉంటుందని సిఐ తెలిపారు. ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారి పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

కంపు కొడుతున్న కట్టమంచి

అపరిశుభ్రంగా ఉన్న వీధులు





ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: కట్టమంచిలో చెత్తాచెదారం రోడ్లపై వేయడంతో కంపు కొడుతోంది. కార్పొరేషన్ చెత్తాచెదారం వేసేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడంతో కట్టమంచి ప్రాంత వాసులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారు. రోడ్లపైకి చల్లాచెదరుగా చెత్త వెలుతు దుర్గంధం వెదజల్లుతోంది. కట్టమంచి నుంచి వెళ్లేటువంటి వాహనదారులు, పాదచారులు ముక్కున వేలు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. వారాలు గడుస్తున్నా కార్పొరేషన్ సిబ్బంది చెత్త సేకరణకు ఇంటి వద్దకు రాకపోవడంతో, తగిన విధంగా చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడంతో, చెత్తన ఎక్కడపడితే అక్కడ వేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. కట్టమంచి పరిసర ప్రాంతాలలో అత్యధికంగా విద్యాలయాలు ఉండడంతో అటగా వెళ్లేటువంటి విద్యార్థులు దుర్గంధంతో గాలికి చెత్తాచెదారం వారిపై వస్తుండడంతో నానా అగచాట్లు పడుతూ అటుగా వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. దీనికి తోడు సకాలంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు నిల్వ ఉండిపోయి దోమలకు ఆవాసాలుగా మారాయి. కాలువలకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరగడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దుర్గంధం, దోమల వలన చిన్నారులు జబ్బులు జ్వరాలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చెత్తకుండీలు ఏర్పాటు చేసి కాలువలు శుభ్రపరచాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వం

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని అనికెర పంచాయతీ అనికెర క్రాస్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జులు విజయరామ్ రెడ్డి, ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ఎప్పుడు లేనివిధంగా టిడిపి సభ్యత్వం నమోదు చేయాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో మునిరెడ్డి, సుబ్రమణి, గోపాల్ రెడ్డి, రమేష్, మునిరత్నం, అజ్జి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అరుణాచలం

అరుణాచలం

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం యామగా నపల్లి మాజీ సర్పంచ్ అరుణాచలం రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వన్నెకుల క్షత్రియ కులస్తుల కొరకు అహర్నిశలు పనిచేస్తానని ఈ పదవిని ఎంతో నమ్మకంగా ఇచ్చిన సీఎం చంద్రబాబుకి, లోకేష్‌కి కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇవ్వాలి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు తహశీల్దార్ అనుమతి ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దాసర్లపల్లిలో విగ్రహ ప్రతిష్టించాలని తహశీల్దార్‌ను కోరినట్లు తెలిపారు.

విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా ముగిసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమూర్తి తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా నిర్వహించిన జాబ్ మేళాలో 142మంది నిరుద్యోగులు హాజరు కాగా అందులో 31మంది ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు తెలిపారు. మీరందరికి నియామక పత్రాలను అందజేశామన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళా నిర్వహించిన అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజ్యలక్ష్మిని, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్‌ను, నియామకాలు నిర్వహించిన పరిశ్రమ ప్రతినిధులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.

జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులు

కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజగోపాల్

రాజగోపాల్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కుప్పం రూరల్: ఏపీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కుప్పం మండలం వానగుట్టపల్లి గ్రామానికి చెందిన రాజగోపాల్‌ను నియమిస్తున్నట్టు టిడిపి అదిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు నూతన డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. నూతన డైరెక్టర్ మాట్లాడుతూ తనను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫోకస్ లైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో ఫోకస్ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వెంకటేష్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంపిపి వెంటనే రూ.10.25లక్షల నిధులు కేటాయించినట్లు వివరించారు. కాగా మంగళవారం లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రధాన రహదారి కూడలిలో ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయడంతో స్థానికులకు సౌకర్యంగా ఉంటుందని ఆయన వివరించారు. కాగా ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకోని నిధులు మంజూరు చేసి ఫోకస్ లైట్లు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీపీ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్యలను పలువురు అభినందించారు.

ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఫోకస్ లైట్లు

IN THE HIGH COURT OF JUDICATURE AT MADRAS
C.M.A. No. 3325 of 2017
The Oriental Insurance Co. Ltd., Salem. ... **Appellant**
-Vs-
N.Mohan Babu,
C.M. Gopal,
... **Respondents**
To.
1. N. Mohan Babu, S/o. Nagaraj, Gudupalle Village, Kuppam Taluk, Chittoor District, Andhra Pradesh.
2. C.M. Gopal, S/o. C.M. Subba Naidu, D.No.2-1-111, Officers Lane, Kongareddipalli, Chittoor Town & District, Andhra Pradesh.
... **Respondents**

The Honourable High Court has ordered notice to you, the respondents in the above appeal fixing the date of hearing on 28.11.2024 and posted the above appeal for hearing on that day for your appearance.

Take notice and appear before the Honourable High Court on 28.11.2024 at 10.30. A.M. either in person or through your pleader failing which, the above appeal will be decided in your absence.

M.Krishnamoorthy,
Counsel for Appellant.

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
Tr.O.P.No. 302 of 2023
O.S.No. 660 of 2017
II AJCJ Court, Chittoor
Between:
C.Sreeramulu Naidu & others ...Petitioners
And:
Smt C.Usha & others ....Respondents
NOTICE TO RESPONDENTS NO. 4 TO 6
1. **Smt A.Bujji** w/o A.Venkatesulu, Hindu, aged about 39 years, House- wife, residing at Ragimanupattada Village, No. 197 Ramapuram Post, Gudipala Mandal, Chittoor District.
2. **A.Jayarama** s/o A.Venkatesulu, Hindu, aged about 20 years, cultivation, residing at Ragimanupattada Village, No. 197 Ramapuram Post, Gudipala Mandal, Chittoor District.
3. **A.Goutham** s/o A.Venkatesulu, Hindu, aged about 19 years, cultivation, residing at Ragimanupattada Village, No.197 Ramapuram Post,Gudipala Mandal, Chittoor District.

Take notice that the above petition filed for transfer of the suit **O.S.No. 660/2017** from the file of II Addl. Junior Civil judge, Chittoor to the Addl. Senior Civil Judge Court, Chittoor is stands posted to **28-11-2024 at 10-30 a.m.** for your notice and appearance before the above Court. Therefore at your liberty to appear either in person or through an Advocate before the above Court on **28-11-2024 at 10-30 A.M.** and raise objections if any, failing which the matter will be decided according to law.

Sd/- (G.VASANTHA KUMAR)
Advocate for Petitioners
Place: Chittoor Date: 11-11-2024

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
Tr.O.P.No. 301 of 2023
O.S.No. 7 of 2016
III AJCJ Court, Chittoor
Between:
C.Sreeramulu Naidu & others ... Petitioners
And:
Smt C.Usha & others ... Respondents
NOTICE TO RESPONDENTS NO. 4 TO 6
1. **Smt A.Bujji** w/o A.Venkatesulu, Hindu, aged about 39 years, House- wife, residing at Ragimanupattada Village, No. 197 Ramapuram Post, Gudipala Mandal, Chittoor District.
2. **A.Jayarama** s/o A.Venkatesulu, Hindu, aged about 20 years, cultivation, residing at Ragimanupattada Village, No. 197 Ramapuram Post, Gudipala Mandal, Chittoor District.
3. **A.Goutham** s/o A.Venkatesulu, Hindu, aged about 19 years, cultivation, residing at Ragimanupattada Village, No.197 Ramapuram Post,Gudipala Mandal, Chittoor District.

Take notice that the above petition filed for transfer of the suit **O.S.No.7/2016** from the file of III Addl. Junior Civil judge, Chittoor to the Addl. Senior Civil Judge Court, Chittoor is stands posted to **28-11-2024 at 10-30 a.m.** for your notice and appearance before the above Court. Therefore at your liberty to appear either in person or through an Advocate before the above Court on **28-11-2024 at 10-30 A.M.** and raise objections if any, failing which the matter will be decided according to law.

Sd/- (G.VASANTHA KUMAR)
Advocate for Petitioners
Place: Chittoor Date: 11-11-2024

డపింగ్ యార్డును పరిశీలించిన ఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ మంగళవారం మంగసముద్రం డపింగ్ యార్డు, వర్మీకం పోస్టు యూనిట్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాఆర్యోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు డపింగ్ యార్డులోని చెత్తను వర్మీ కంపోస్టు యూనిట్‌కు తరలించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డపింగ్ యార్డు పరిసరాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

డపింగ్ యార్డును తనిఖీ చేస్తున్న ఎంహెచ్‌ఒ డాక్టర్ లోకేష్

జగన్‌ను సిఎం చేయడమే లక్ష్యం

వైసిపి జిల్లా అధ్యక్షులు భూమన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమని, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం చిత్తూరులోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి విజయానంద రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొన్నారు. సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రతినెలా ఏదో ఒక నెపంతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వైసీపీ కార్యకర్తలపై అక్రమ అరెస్టుకు తెరతీశారన్నారని విమర్శించారు. వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్ను సీఎం చేయడమే లక్ష్యంగా అందరూ ఏకతాటి పై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు గాయత్రి దేవి, నాయకుల జ్ఞాన జగదీష్, పురుషోత్తం రెడ్డి, కార్పొరేటర్లు మహిళ నాయకులు పాల్గొన్నారు.

రూ. 4.376 కోట్లు కేటాయింపు పై

ముస్లీం నేతల హర్షం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లీం మైనార్టీల అభివృద్ధి కోసం రూ.4.376 కోట్లు కేటాయింపుపై తెలుగుదేశం ముస్లీం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలోనే ముస్లీం మైనార్టీలకు ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ముస్లీం మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. నాయకులు ఫిరోజ్, జాఫర్, అత్తు, ఆన్సర్, గౌస్, మహబూబ్, జిలాని, రియాజ్, ఆన్సర్, టైలర్ బాష, సిరాజ్, అబుల్, మూసా పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం జిల్లా నాయకులు భువనేశ్వరి మంగళవారం రెండు సచివాలయాల్లో వినతిపత్రాలను అందించారు. ఆమె మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 15వ తేదీ ప్రజాసమస్యల పరిస్కారం కోసం ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మండలంలోని పిసి.గుంట, అల్లప్పల్లి గ్రామాల్లో సమస్యలపై స్థానిక సచివాలయాల్లో అర్జీలు సమర్పించామని తెలిపారు. గ్రామాల్లో డ్రైనేజ్ కాలువల్లో పూడికతీతలు, చెత్త సేకరణ, భూ సమస్యలు, కూలీలకు ఉపాధి లేకపోవడం వంటి సమస్యలతో పాటు కరెంట్ చార్జీల పెంపు, నిత్యావసర ధరలు, దళితులపై, మహిళలపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు శివ, సోములు పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 26వ తేదీ ప్రజాసమస్యలపై కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా నాయకులు నాగరాజు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసేలా కార్మిక చట్టాల కుదింపు, ప్రజావ్యతిరేక విధానాలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్ర, రమాదేవి, దామోదరం, రఘు, సుగుణ, జయశంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: ఇటీవల పూతలపట్టులో జరిగిన యుటిఎఫ్ జిల్లా మహాసభలలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమగ్ర సీనియర్, రెగ్యులరైజేషన్ జాబితాలను డీఎస్సీల వారీగా మార్కులు, మెరిట్ నెంబర్‌తో సహా ప్రకటించాలన్నారు. అలాగే ఇటీవల సాధారణ ఎన్నికల సందర్భంగా వేసవి సెలవులలో శిక్షణలు, డ్యూటీలు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను నమోదు చేయడానికి ఉత్తర్వులు మంజూరు చేయాలని, ఉమ్మడి జిల్లాలో మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలలో పదోన్నతుల సీనియారిటీ జాబితాలను విడుదల చేయాలని, వర్కర్స్మెంట్లో జరిగిన సంబంధాలను సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మణిగండన్, సహాధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు, ఎస్.రెహనా బేగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.దీనాతి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు డి.ఏకాంబరం, పంటపల్లి సురేష్, ఎం.పార్థసారథి, ఎంవి.రమణ నాయకులు డి..సర్దార్, ఎస్.భానుప్రకాష్, పెద్దబ్బరెడ్డి, పి.మధుసూదన్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే పారిశుధ్యం: ఎంపిడిఓ

ప్రజాశక్తి-కార్వేటినగరం

ప్రతి గ్రామ పంచాయతీలలో సంపూర్ణ పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో టి చంద్రమౌళి అన్నారు. మంగళవారం అన్నూరు, అమ్మపల్లి పంచాయతీలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి కాలనీలలో మురుకి నీళ్ల, ముళ్ల పొదలు, డ్రైనేజీలు శుభ్రపరిచి చెత్త చెదరాలు తొలగించాలన్నారు. నీటి ట్యాంకర్లలో క్లోరినేషన్ చేయాలని, పైపులైన్ లీకేజీలు ఎప్పటికప్పుడు మరమ్మతు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. సర్పంచ్‌ల సమన్వయంతో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ అపార 12 అంకెల గుర్తింపు వ్యవస్థ

ఉన్నత పాఠశాల హెచ్‌ఎంల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఈఓ

ప్రజాశక్తి-కార్వేటినగరం: భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించ బడిన 12 అంకెల గుర్తింపు వ్యవస్థ అపార విద్యార్థుల ఆకాడమీ పూర్వకచని ట్రాక్ చేయడానికి వారు అభ్యసన ప్రయాణంలో వారి విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడే విద్యార్థుల కోసం ప్రత్యేక ఐడిని సృష్టించాల్సిన అవసరాన్ని 2020 జాతీయ విద్యా విధానం తెలియజేసిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల నుంచి డిపిజి వరకు చదివే విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేందుకు మంగళవారం హెచ్‌ఎంలతో, ఎమ్మార్సీ భవనంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన ఆధార్‌లో వివరాలు తప్పనిసరిగా నమోదై, డిక్లరేషన్ ఫామ్‌లో నింపి ఎంపీడీవో సంతకంతో ఆధార్ సెంటర్లో సరి చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఆపార్ జనరేట్ చేసే విషయంలో విద్యార్థుల యొక్క పేరు పుట్టిన తేదీ సరిచూసుకొని నమోదు చేయాలని తెలిపారు. ఎంఇవో మనోజ్ కుమార్,హెచ్‌ఎంలో పాల్గొన్నారు.

రూల్స్ పాటించకుంటే జరిమానా : డీఎస్పీ

ప్రజాశక్తి- పలమనేరు : పట్టణంలోని ఆటో డ్రైవర్లకు పలమనేరు డీఎస్పీ డి.ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రోడ్డు నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని లేకుంటే చట్టరీత్యా తీసుకునే చర్యలు, కేసులు, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. యూనిఫాం ధరించాలని, పరిమితిని మించి ప్యాసింజర్లను ఎక్కించరాదని, ముందువైపు డ్రైవర్ పక్కన ప్యాసింజర్లను కూర్చోబెట్టరాదని లగేజ్ ఆటోలలో కూడా పరిమితిని మించి లోడ్లు వేసుకోకూడదని, అలా పాటించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలమనేరు గంగవరం సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి- గుడిపాల: మండలంలోని చీలాపల్లి క్రాస్ రోడ్ వద్ద ఎస్సై రామ్మోహన్ వాహనాల తనిఖీ చేపట్టారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చైన్ స్నాచింగ్ ఈ మధ్య ఎక్కువ జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి ఆకస్మిక తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులందరు ధ్రువపత్రాలను వాహనాల్లో ఉంచుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలను పాటించాలని, మద్యం తాగి వాహనాలను నడప రాదని, ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘిస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఐరాల: కాణిపాకం పరిసర ప్రాంతంలో ఎస్సై ఎస్సై ధరణిధర్ వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ చట్టాలను కఠినంగా అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొన్ని లాడ్జిలలో రికార్డులు లేనట్లు కూడా గుర్తించడం జరిగిందని, అపరిచిత వ్యక్తులకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి లాడ్జిలో రూములు ఇస్తే ఆ లాడ్జి యజమానుల పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎంపీడీఓ లక్ష్మీ కాంత్

ప్రజాశక్తి - రామకుప్పం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 89–పెద్దూరు, ననియాల గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాల్లో చేపట్టనున్న కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టాలని ఆదేశించిందన్నారు. టిడిపి నేతలు గజేంద్ర, లోకేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట, కందూరు పంచాయతీల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు మేనక, జయశంకర్ నేతృత్వంలో మురుగునీటి కాలువలు శుభ్రం చేయిస్తున్నారు. చెత్తాచెదారం తొలగింపు కార్యక్రమం జరుగుతోంది. కందూరు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను, వృధా మట్టిని డోజర్‌తో శుభ్రం చేయిస్తున్నారు. పరిశుభ్రతకు ప్రజలందరి సహకారం కావాలని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీటిని వృధా చేయకుండా సక్రమంగా వినియోగంచుకోవాలని వారు సూచించారు. సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ఎంపిడిఓ

పెద్దపంజాణి: మండలంలో అన్ని పంచాయతీ గ్రామాల్లో నిరంతర పారిశుధ్య పనులు చేపట్టడం వల్ల మండలం పరిశుభ్రత సంతరించుకుంటుందని ఎంపీడీవో బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపురం, మ్మరాజుపల్లి, ముదరంపల్లి గ్రామపంచాయతీలలో ఎంపీడీవో బాలాజీ పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి శంకర్రాయలపేట, నిడిగుంట, అమ్మరాజుపల్లి పంచాయతీలలో పనులను పరిశీలించారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని 23పంచాయతీల్లోని గ్రామాలలో పారిశుధ్య పనులు జరగాలని, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని ఎంపీడీవో మోహన్‌మురళి తెలిపారు. మంగళవారం అంబర మహారాజపురం గ్రామపంచాయతీ దిగువ రిపుంజ రాజపురం గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న దిబ్బలను పారిశుధ్య కార్మికుల సాయంతో తొలగించడంతోపాటు డ్రైనేజీ కాలువలను పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. సర్పంచ్ మల్లికా, పంచాయతీ కార్యదర్శి కేశవులు పాల్గొన్నారు.

'ఈ బడ్జెట్ ప్రజల్లో నమ్మకాన్ని తెచ్చింది'

- టిడిపి పార్లమెంట్ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రాష్ట్ర బడ్జెట్ ప్రజల్లో నమ్మకాన్ని కలిగించిందని టిడిపి పార్లమెంట్ టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి జీవరత్నం అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి అనాలోచిత విధానాల వల్ల అప్పుల పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బడ్జెట్ ఇది అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండింటికి ప్రాధాన్యత ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులతోపాటు అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు కేటాయించిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు అమలుకు పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా సిఐటియు నాయకులు మధు కోరారు. మంగళవారం విజయవాడలోని మంగళగిరిలో జనవాణి వేదిక కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. మధు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా అమలు కావడం లేదన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకి జీవో నెంబర్ 680 ప్రకారం 10,000 రూపాయలు వేతనం చెల్లించాలని కోరారు. ఆయన వెంట బాలాజీ, చలపతి ఉన్నారు.